# 16th Meeting of the Working Mechanism for Consultation & Coordination on India-China Border Affairs

# July 10, 2020

## భారత్- చైనా వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయ కార్య మండలి 16వ సమావేశం

జూలై 10, 2020

భారత్ - చైనా వ్యవహారాలపై సంప్రదింపులు, సమన్వయ కార్యమండలి (డబ్ల్యూఎంసీసీ) 16వ సమావేశం జూలై 10, 2020న జరిగింది. భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలో తూర్పు ఆసియా వ్యవహారాలు చూసే సంయుక్త కార్యదర్శి నేతృత్వం వహించారు. చైనా ప్రతినిధి బృందానికి చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలోని సరిహద్దు, మహాసముద్ర విభాగపు డైరెక్టర్ జనరల్ నాయకత్వం వహించారు.

2. రెండు పక్షాలు కూడా జూన్ 17, 2020న రెండు దేశాల విదేశాంగ మంత్రుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని, ఇద్దరు ప్రత్యేక ప్రతినిధుల (ఎస్ఆర్‌లు) మధ్య జూలై 5, 2020న టెలిఫోన్ సంభాషణల్లో కుదిరిన ఒప్పందాన్ని గుర్తు చేసుకున్నాయి. ద్వైపాక్షిక ఒప్పందాలు, ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)వెంబడి సైనిక బలగాల మొహరింపునుపూర్తిగా తగ్గించడం, భారత-చైనా సరిహద్దుల వెంబడి శాంతి, సామరస్యాలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని రెండు పక్షాలు పునురుద్ఘాటించాయి. సరిహద్దు ప్రాంతాల్లో

శాంతి సామరస్యాలు వెల్లివిరిసేందుకు ద్వైపాక్షిక సంబంధాల్లో సమగ్ర అభివృద్ధి అవసరమని రెండు పక్షాలూ అంగీకరించాయి.

3. పశ్చిమ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి భారత-చైనా సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితితో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న బలగాల నిష్క్రమణ ప్రక్రియను వారు సమీక్షించారు. సీనియర్ కమాండర్ల మధ్య కుదిరిన అవగాహనను నిజాయితీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని రెండు పక్షాలు అంగీకరించాయి. ప్రత్యేక ప్రతినిధులు అంగీకరించిన విధంగా సీనియర్ కమాండర్లు త్వరలో సమావేశమై సమయబద్ధంగా బలగాల నిష్క్రమణ, ఉద్రిక్తతల తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తారు.

4. సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనేందుకు దౌత్యపరంగా, సైనికస్థాయిలో ప్రస్తుతం జరుగుతున్న చర్చలను కొనసాగించాలని రెండు పక్షాలు అంగీకరించాయి. ఈ క్రమంలో సమీప భవిష్యత్‌లో డబ్ల్యూఎంసీసీ సమావేశం మరో దఫా ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి.

**న్యూఢిల్లీ**

**జులై 10, 2020**

*****

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.